క్లుప్తంగా

స్వామికి వెండి ఆభరణం బహూకరణ



బనిగండ్లపాడులో వెండి నాగాభరణం అందజేస్తున్న భక్తురాలు

ఎర్రుపాలెం: బనిగండ్లపాడు గ్రామంలో శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో తిరునాళ్ల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ తల్లపురెడ్డి పద్మ రూ.85వేల విలువైన వెండి నాగాభరణాన్ని స్వామికి సమర్పించారు. ఆలయ అర్చకుడు నర్సింహమూర్తికి ఆభరణాన్ని అందజేశారు. అనంతరం మండలస్థాయి స్లోసైకిల్ పోటీలను ఆలయ కమిటీ చైర్మన్ పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌రావులు ప్రారంభించారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ

చింతకాని: చింతకాని పోలీస్‌స్టేషన్‌ను ఖమ్మం సీపీ సునీల్ దత్ శుక్రవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి మండలంలో శాంతి భద్రతల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్‌మీరా, సిబ్బంది పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత



స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు, అతిథులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రుద్రాక్షపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాసరి మాధవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను తెలుగు ఉపాధ్యాయులు పి.రమాదేవి ఉచితంగా అందించారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ నక్కా రాజేశ్వరరావు, గ్రామపెద్దలు దాసరి శ్రీధర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం రత్తయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఎస్.రామారావు, బి.సంధ్య, సిహెచ్ రమేష్‌బాబు, పి.రమాదేవి, విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టారం అంబేడ్కర్‌నగర్‌లో వైద్యశిబిరం



కిష్టారం అంబేడ్కర్‌నగర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

సత్తుపల్లి: కిష్టారం అంబేడ్కర్‌నగర్‌లో శుక్రవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించారు. 147 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వైద్యులు పి.స్రవంతి, సువర్ణరేఖ, డాక్టర్ నర్సింహారావు, డాక్టర్ శిరీషలు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటి జీఎం కోటిరెడ్డి, కిష్టారం పీఓ నర్సింహారావు, ఎంపీటీసీ పాలకుర్తి సునీత, మాజీ సర్పంచ్ చెట్టుమాల రేణుక, ఈశ్వర్, భరణి, బాలాజీ, రాజు, దేవదాసు, విజయసందీప్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కుటుంబానికి సాయమందిస్తున్న కాంతారావు

సత్తుపల్లిరూరల్: అంబేడ్కర్‌నగర్‌కు చెందిన గొల్లమూడి రాఘవులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. అదే కాలనీకి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ కంభంపాటి కాంతారావు రాఘవులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఓం నమః శివాయ



మధిర: అభిషేకం చేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి



పెనుబల్లి: శివలింగం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



కల్లూరు: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూజలు



కారేపల్లి: శివలింగాన్ని దర్శించుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా: అయ్యప్ప క్షేత్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగాల వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

మహాశివరాత్రి వేడుకలు పలు మండలాల్లో వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు హరహర మహాదేవ శంభోశంకర అంటూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాల్లో పరమశివుడిని కొలుస్తూ.. ప్రభలతో వచ్చి స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాలు నిర్వహించారు. శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్.. పిల్లలను, పెద్దలను ఆకర్షించింది. జాతరలో ఎటువంటి సంఘటనలు చోటుచేసుకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: గుడిపాడు శివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి పూజలు



కల్లూరురూరల్: గొర్రె పొట్టేళ్ల ప్రభబండితో శివాలయానికి వస్తున్న దృశ్యం



వైరారూరల్: భక్తులను ఆశీర్వదిస్తున్న అర్చకులు



ముదిగొండ: వల్లాపురం మల్లికార్జునస్వామి దేవాలయంలో..



కొణిజర్ల: శివాలయంలో పూజలు చేస్తున్న పూజారి



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..



కొణిజర్ల: అనంతారం ఆలయంలో చిన్నారి..



తల్లాడ: శివాలయంలో శివలింగానికి అలంకరణ చేసిన అర్చకులు



బోనకల్: ముష్టికుంట్ల శివాలయంలో భక్తుల పూజలు



సత్తుపల్లిరూరల్: భక్తులకు అన్నదానం చేస్తున్న కమాండెంట్ పి.వెంకట్‌రాములు



వైరారూరల్: స్నానాల లక్ష్మీపురంలో వైరా నదిపై భక్తుల రద్దీ

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

చింతకాని: క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. మండలంలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. నేతాజీ యువజన సంఘం సభ్యులు గత 42 సంవత్సరాలుగా జాతర సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భట్టివిక్రమార్క సతీమణి నందిని, తనయుడు సూర్యవిక్రమాదిత్య, గ్రామ మాజీసర్పంచ్ ఈశ్వరమ్మ, మాజీ ఉప సర్పంచ్ గోపాలరావు, నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపకుడు శ్రీరాములు, జిల్లా అధ్యక్షుడు నేతాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు

ఏన్కూరు: మండలంలోని మేడేపల్లి లోతువాగులో రూ. 2.50 కోట్లతో చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణానికి శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలూరుపాడు మండలానికి మూడు చెక్‌డ్యాంలు, కారేపల్లి, ఏన్కూరు మండలాలకు ఒక్కొక్క చెక్‌డ్యాం మంజూరు అయినట్లు తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ లక్ష్మనాయక్, స్వర్ణ నరేందర్, ఈఈ బాబురావు, డీఈ కిషోర్, ఏఈలు నవీన్, మీనా, రంజిత్ పాల్గొన్నారు.

మేకలతండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

కారేపల్లి: మండల పరిధిలోని మేకలతండా గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం ప్రకటించారు. మేకలతండా గ్రామస్తులు బానోత్ రామ్మూర్తినాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేయగా.. ఆయన పై విధంగా స్పందించారు. గ్రామంలో సైడ్ డ్రెయిన్లు లేకపోవటంతో మురుగు నీరు రోడ్లపైనే పారుతుందని, దీంతో గ్రామం మురికికూపంగా మారి దుర్వాసన వెదజల్లుతుందని, గ్రామస్తులు అనారోగ్యాల పాలవుతున్నారని, దీంతో పాటు, గ్రామంలో సీసీ రోడ్లు వేసి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

షాదీఖానా సమస్యలపై వినతి..

కారేపల్లి: కారేపల్లి గ్రామంలోని జామా మసీద్ సమీపంలో నిర్మించిన షాదీఖానాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మునీర్ పటేల్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. షాదీఖానాకు ప్రహరీ నిర్మించాలని, షెడ్డు నిర్మాణం చేపట్టాలని, టాయిలెట్స్ నిర్మాణం వంటి సౌకర్యాలను కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టోనీ వీరప్రతాప్, కమిటీ సభ్యులు నజీర్, షఫీ, సర్దార్, మతీన్, ఎండీ యాకూబ్ అలీ, ఖైరుద్దీన్, శంషుద్దీన్, మజీద్ పాషా, ఖదీర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



తల్లాడ : బీజేపీ నాయకులతో వినోద్‌రావు

వైరా/తల్లాడ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పాటుపడాలని ఆ పార్టీ నాయకుడు తాండ్ర వినోద్‌రావు సూచించారు. వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అలాగే, తల్లాడ మండలం అన్నారుగూడెంలో జరిగిన సమావేశంలో వినోద్‌రావు మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని తెలిపారు. దేశంలో మోదీ అభివృద్ధిని చేసి ప్రజలు మూడోసారి బీజేపీకే పట్టం కట్టాలని నిర్ణయించారన్నారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ మేరకు కార్యకర్తలు డ్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. నాయకులు కోసూరు గోపాలకృష్ణ, వెంకటకృష్ణ, దోసపాటి కల్యాణ్‌రామ్, గుత్త నాగేంద్ర బాబు, తేజావత్ బాలాజీనాయక్, కృష్ణారావు, నాగేశ్వరరావు, రమేష్, సుధాకర్, హరీష్, రామారావు పాల్గొన్నారు.

బుగ్గపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు



శ్రీనివాసరావును పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడులోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారగని శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనను ఆలయ ధర్మకర్త చినుకిబోతుల అన్నపూర్ణ, గ్రామపెద్దలు శివరామకృష్ణ(శివబాబు)లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పునఃనిర్మాణానికి సహకారిస్తానని తెలిపారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



బోనకల్: స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు



ఏన్కూరులో..

బోనకల్/ఏన్కూరు: బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్ గ్రామాలతో పాటు ఏన్కూరులోని కేసుపల్లి, ఏన్కూరు గ్రామాల్లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

10న గురుకులాల పేరెంట్స్ జిల్లా కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో 10న గురుకులాల పేరెంట్స్ జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ కోట లోకేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పేరెంట్స్ కమిటీ కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సదుపాయాలు అంతంతే

- లక్ష్మీపురం స్నానాల ఘాట్ వద్ద మహిళా భక్తుల ఇక్కట్లు
- మురికి నీటిలోనే పుణ్యస్నానాలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



ఆలయ ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్



తక్కువ ఎత్తులో గ్రీన్ మ్యాట్‌తో ఏర్పాటు చేసిన దుస్తులు మార్చుకునే గది



ఖాళీగా దర్శనమిస్తున్న బారికేడ్లు

వైరారూరల్: ఏడాదికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి జాతరలో పుణ్యస్నానాలు ఆచరించి, జాగారాలు చేసి మొక్కులు చెల్లించుకోని శివపర్వతులు అనుగ్రహం పొందాలని కోటి ఆశలతో లక్ష్మీపురం జాతరకు తరలి వచ్చిన భక్తులకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన నిరాశే ఎదురైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో ప్రతి ఏటా ఇక్కడ వైభవంగా జాతర నిర్వహిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన భక్తులు సమస్యలతో సతమతమయ్యారు. భక్తులు సడిపడ నీరు లేక మురికినీటిలోనే పుణ్యస్నానాలు ఆచరించారు. దుస్తులు మార్చుకునేందుకు ఒక గది సరిపడకపోవడంతో మరోనాలుగు గదులుగా గ్రీన్ మ్యాట్లతో ఏర్పాటు చేశారు. కానీ భక్తులు వేలసంఖ్యలో ఉండడంతో సరిపడక ఇబ్బందులకు గురైయ్యారు. ప్రతి ఏటా ఇదే సమస్య పునరావృతం అవుతున్నా.. దేవాదాయశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

స్త్రీలను గౌరవించాలి..

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు.. పలువురి మహిళలను శాలువాలతో సత్కరించి, మెమొంటోలను అందించి అభినందించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: మహిళా పాస్టర్లను సన్మానిస్తున్న ఎన్‌సీసీ నాయకులు



సత్తుపల్లిరూరల్: నాలుగు ఉద్యోగాలు సాధించిన విజయను సత్కరిస్తున్న కమాండెంట్ పి.వెంకట్‌రాములు



వైరారూరల్: ఎంపీడీఓ సరస్వతికి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



ఎర్రుపాలెం: కాంగ్రెస్ కార్యాలయంలో..